మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన కారు

ఒకరి మృతి, మరొకరికి గాయాలు

పరిగి, జనవరి 23: మోటార్ సైకిల్‌ను కారు ఢీకొనగా ఒక వ్యక్తి మృతిచెందడంతో పాటు మరో వ్యక్తికి గాయాలైన ఘటన పరిగి పట్టణ శివారులో గురువారం ఉదయం జరిగింది. ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోల్కంపల్లి గ్రామానికి చెందిన బాయికాడి చిన్న బుచ్చయ్య అదే గ్రామానికి చెందిన గణపురం శ్రీనివాస్‌లు పంటలకు పిచికారి చేసే పురుగుమందులు కొనుగోలు కోసం మోటార్‌సైకిల్‌పై పరిగికి వచ్చారు. పరిగి శివారులోని ఓ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ పోయించుకునేందుకు మలుపుతుండగా వెనకాల నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో బుచ్చయ్యకు తీవ్ర గాయాలవగా శ్రీనివాస్‌కు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వికారాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుచ్చయ్య మృతి చెందాడు. శ్రీనివాస్ అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుచ్చయ్య కుమారుడు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ధారూరు రైల్వేస్టేషన్‌లో

మరిన్ని రైళ్లను ఆపాలి

ధారూరు,జనవరి 23: ధారూరు మండల పరిధిలోని ధారూరు రైల్వేస్టేషన్‌లో తాండూరు ప్యాసింజర్, బీజాపూర్ ఎక్స్‌ప్రెస్, హుబ్లీ ఎక్స్‌ప్రెస్, రైళ్లను నిలపాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సిఫార్సు మేరకు బీజేపీ నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే జియం అరుణ్ కుమార్ జైన్ జీ, డీజీఎం కొట్ల ఉదయ్‌నాథ్‌లకు వినతి పత్రం అందజేశారు. దీంతో అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి, నాయకులు శివరాజ్, వడ్లనందు, రాజూ నాయక్, వివేకానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

చైల్డ్ పోర్నోగ్రఫీ డౌన్‌లోడ్..

ముగ్గురు అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): చైల్డ్ పోర్నో గ్రఫీతో సంబంధమున్న మూడు కేసుల్లో ముగ్గురు నిందితులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లైటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీఎంఈసీ) పోర్టల్ నుంచి వచ్చిన సమాచారంతో మూడు వేర్వేరు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత తెలిపారు. ఇంటర్‌నెట్‌లో చైల్డ్ ఫోర్నో గ్రఫీని సెర్చ్ చేయడం, వీడియోలు డౌన్‌లోడ్ చేయడం, వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేసి, సర్క్యులేట్ చేయడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా చేశారంటే వారిని ఎన్‌సీఎంఈసీ పోర్టల్ గుర్తిస్తుంది. ఇందులో భాగంగానే హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగాలు చేసే ముగ్గురు యువకులు వేర్వేరుగా పిల్లలకు సంబంధించిన అశ్లీల వీడియోలు ఇంటర్‌నెట్‌లో చూసి వాటిని డౌన్‌లోడ్ చేశారు. ఆ తరువాత నకిలీ స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్స్ ఐడీలలో తయారు చేసి అందులో పోస్టు చేశారు. దీనిపై వేర్వేరు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్(సీఎస్ఏఎం) నేరమని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సైబర్ టిప్ లైన్ రిపోర్టు ఆధారాలతో కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని డీసీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

నవాబుపేట: మాదిరెడ్డిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

పరిగి: కులకచర్ల మండల కేంద్రం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

యాలాల: రాఘవపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

పేదల సంక్షేమమే సర్కార్ లక్ష్యం

గ్రామ సభల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి. బుయ్యని మనోహర్‌రెడ్డి

పరిగి, జనవరి 23 : అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కులకచర్ల , దోమ మండల కేంద్రాల్లో, కిష్టాపూర్‌లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ప్రభుత్వం మూడు పథకాలు ప్రారంభిస్తుందన్నారు. సంక్షేమ పథకాల కోసం ఈనెల 25వ తేదీ వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారందరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రతి పేద వారికి మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కిష్టాపూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పరిగి పట్టణంలో జరిగిన గ్రామసభలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కులకచర్ల, పూడూరు, చౌడాపూర్ మండలాల్లోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దోమ పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేశ్‌బాబు, కులకచర్లలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్‌రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.

నవాబుపేట: అర్హుల ఎంపిక కోసమే గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లిలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో లక్షా 9వేల మంది రైతులకు రూ.850 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో లక్షా 300 మంది రైతులకు రూ.770 కోట్ల రుణమాఫీ అయిందన్నారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులందరికీ కూడా రుణమాఫీ చేసి తీరుతామని గుర్తుజేశారు. రంగారెడ్డి రీజియన్‌లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా 2 కోట్ల 70 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ ఈ ప్రక్రియ అంత కూడా నిరంతరం జరిగేదని ఇంకా ఎవరైన దరఖాస్తు చేసుకోని వారు ఉంటే చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గీతా రాథోడు, పీఏసీఎస్ రాంరెడ్డి, తహసీల్దార్ జయరామ్, ఎంపీడీవో అనురాధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శులు ఉన్నారు.

యాలాల: యాలాల మండల పరిధిలోని బెన్నూరు గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.5 లక్షలతో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ భవనానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సంగెం కుర్దు, రాఘవాపూర్, కమాల్‌పూర్ గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయానికి పండగ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల భీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షులు భీమయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప, సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, అమర్నాథ్ రెడ్డి, గురురాజ్‌జోషీ, వికాస్ జోషీ, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్ మండలంలోని మదన్‌పల్లి, నారాయణపూర్, పెండ్లిమడుగు, పీలారం, పాతూరు గ్రామాల్లో గ్రామసభలు మండల ప్రత్యేకాధి కారులు ఎంపీడీవో వినయ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీవో దయానంద్, వ్యవసాయాధికారిణి ప్రసన్న లక్ష్మీ నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేశ్, వెంకటేశం, టెక్నికల్ అసిస్టెంట్ ఝాన్సీ , నర్సింహులు, దినేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం/కోట్‌పల్లి: ప్రజాపాలనలో ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ఇంకా అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని అడిషనల్ కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. గురువారం కోట్‌పల్లి, బంట్వారం మండలాల్లోని గ్రామ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు డానియల్, రాములు, తహసీల్దార్‌లు శ్రీనివాస్, విజయ్‌కుమార్, ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు యాదగిరి, పోచారం వెంకటేశం, సిద్దిరాములు, అంజయ్య పాల్గొన్నారు.

బంట్వారం మండల కేంద్రం గ్రామసభలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సుధీర్

పరిగి గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్

వికారాబాద్: మదన్‌పల్లి గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో వినయ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, జనవరి 23: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో గురువారం సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి స్వామి, గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, రాంచంద్రయ్య, భరత్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సంఘీభావం

కొడంగల్, జనవరి 23: ప్రభుత్వాలు ఇప్పటి వరకు వేసిన అన్ని కమిషన్లు, సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణ చేపట్టాల్సిందేని స్పష్టం చేసినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని బీసీ నేత దరువు అంజన్న ఆరోపించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి బీసీలు మద్దతు తెలుపుదామని పిలుపునిచ్చారు. వచ్చే నెల ఫిబ్రవరి నెల 7వ తేదీన హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు-వేయి గొంతుల మహాప్రదర్శనకు బీసీలు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.వెంకటేశ్వర్లు, ఎరన్‌పల్లి శ్రీనివాస్, గోవర్ధన్‌చారి, రమేశ్‌బాబు, శ్రీనివాస్, లక్ష్మప్ప, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ సేవలు మరువలేనివి

తాండూరు: సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న విద్యార్థులు, నేతలు

మర్పల్లి మండలం కోటమర్పల్లిలో..

తాండూరు, జనవరి 23: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం తాండూరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని గ్రామాల్లో, విద్యాలయాల్లో నేతాజీ విగ్రహానికి, చిత్రపటానికి రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాండూరు పట్టణం శాంత్‌మహల్ చౌరాస్తాలోని సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘం ప్రతినిధులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి సెల్యూట్ చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నేతాజీని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

మర్పల్లి: నేతాజీ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని ఎస్సై సురేశ్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో నేతాజీ జయంతిని జరుపుకున్నారు. కోటమర్పల్లి నేతాజీ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యద ర్శి రాచన్న, సొసైటి మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి, జైహింద్‌రెడ్డి, రమేశ్ గౌడ్, నర్సింహా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రావెల్ బుకింగ్స్ పేరుతో మోసం. .నిందితుడి అరెస్టు



తల్లెం దినేష్ కుమార్ రెడ్డి

ఖైరతాబాద్, జనవరి 23: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ.. పేర్లు మార్చుకుంటూ ట్రావెల్ బుకింగ్స్ పేరుతో అమాయకులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పలు పోలీస్‌స్టేషన్లలో అతనిపై అనేక కేసులు నమోదయ్యాయి. ఎట్టకేలకు గురువారం ఆ నిందితుడు పోలీసులకు చిక్కాడు. పంజాగుట్ట డీఐ బి.శ్రవణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజంపేటకు తల్లెం దినేశ్‌కుమార్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో ట్రావెల్స్ బుకింగ్, వీసా పేరుతో దుకాణాలను ఏర్పాటు చేసి ఫేక్ బుకింగ్, వీసాలు ఇస్తూ అమాయకులను మోసం చేస్తూ వస్తున్నాడు. అంతేకాకుండా తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు సైతం పాల్పడ్డాడు. 2010లో ఏపీలోని రాయచోటి పోలీసు స్టేషన్‌లో అతడిపై దొంగతనం కేసు నమోదైంది. అదే సంవత్సరం ఆత్మకూరు, ఓబులవారిపల్లి, రాజంపేట, మన్నూరు, కోడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చీటింగ్, దొంగతనాల కేసులు, బంగారుపాల్యం పోలీస్‌స్టేషన్లలో నాన్‌బెయిలబుల్ కేసు సైతం నమోదు చేశారు. 2011లో ఒక్క రాజంపేట పోలీస్‌స్టేషన్‌లోనే నాలుగు కేసులు పెట్టారు. 2015లో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి పీఎస్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కాగా, ఏ ప్రాంతానికి వెళ్లినా పేర్లు మార్చుకుంటూ, ఫేక్ ఐడీలను పెట్టి తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాడు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ సోమాజిగూడలో ట్రావెల్స్ బుకింగ్ సంస్థను ఏర్పాటు చేసి అనేక మందిని ఫేక్ వీసాలతో మోసం చేశాడు. ప్రస్తుతం అతడి పేరును సింగమనేని సిద్ధార్‌రెడ్డిగా మార్చుకొని సన్నీ ట్రాన్సిట్ ట్రావెల్స్ రెండు బస్సులను నడుపుతున్నాడు. గత 15ఏండ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్న నిందితుడు దినేష్ కుమార్ రెడ్డిని ఎట్టకేలకు పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

గంజాయి రిసీవర్ అరెస్ట్

పరారీలో స్మగ్లింగ్ ముఠా

కారుతో పాటు గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న ముఠాపై ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. అయితే పోలీసుల దాడులను ముందే పసిగట్టిన ముఠా గంజాయితో ఉన్న కారును వదిలి పారిపోగా, గంజాయి తీసుకునేందుకు వచ్చిన వ్యక్తిని అరెస్టు చేశారు. మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం... కె.సతీశ్, ఎస్.రజిత ఒడిషా కేంద్రంగా నగరానికి గంజాయి రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఆబ్కారీ పోలీసులు గురువారం నాంపల్లి ప్రాంతంలో మాటు వేశారు. కాగా, ధూల్‌పేటలోని యోగేష్ జాదవ్‌కు గంజాయి ఇవ్వడానికి కారులో వచ్చిన సతీశ్ నాంపల్లి ప్రాంతానికి చేరుకుని యోగేష్ జాదవ్ కోసం వేచి ఉన్నాడు. అంతలోనే ఆబ్కారీ పోలీసుల రాకను పసిగట్టిన నిందితుడు కారు వదిలో అక్కడి నుంచి పరారయ్యాడు. అదే సమయంలో గంజాయి తీసుకునేందుకు వచ్చిన యోగేష్ జాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, కారు, అందులో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అయితే గంజాయి సరఫరాలో సతీశ్‌తో పాటు రంజిత, ఎం.ప్రశాంత్, రాహుల్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విచారణలో తేలడంతో వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు. నాంపల్లి ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గంజాయి పట్టుకున్న వారిలో సీఐలు చంద్రశేఖర్, సుధాకర్‌వర్మ, ఎస్ఐ సాయికిరణ్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, అజీమ్, సుధీర్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, రాకేశ్, మహేశ్ ఉన్నారు.

అందుబాటులోకి

డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ

దేశంలోనే రాచకొండలో మొదటిది : కమిషనర్ సుధీర్‌బాబు

మొదటి దశలో మహేశ్వరం జోన్‌లో ప్రారంభం



సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): రాచకొండలో డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను దేశంలోనే మొదటి సారిగా అందుబాటులోకి తెచ్చినట్లు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. గురువారం మహేశ్వరం జోన్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్లలో కమ్యూనికేషన్ వ్యవస్థను అనలాగ్ నుంచి డిజిటల్‌కు మార్చినట్లు, ముమ్ముందు మిగతా జోన్లలోని అన్ని ఠాణాలకు ఇదే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని ఆయన వెల్లడించారు. మహేశ్వరంలో జోన్‌లోని 1715 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న 10 లాఅండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది ఎలాంటి అంతరాయం లేకుండా వేగంగా సమాచారం అందించేందుకు కొత్త వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఈ వ్యవస్థను ప్రారంభించేందుకు ఎలాంటి వ్యయం చేయలేదని, ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరికరాల సాయంతోనే ఈ నూతన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సుధీర్‌బాబు తెలిపారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయం నుంచి కొత్త కమ్యూనికేషన్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ ఐటీ అండ్ కమ్యూనికేషన్ జె.శ్రీనివాసరావు, ఎస్బీ డీసీపీ నర్సింహారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

సినీ దర్శకుడి అదృశ్యం..కేసు నమోదు

మియాపూర్, జనవరి 23: ఓ సినీ దర్శకుడు అదృశ్యమైన సంఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకున్నది. మియాపూర్ పోలీసులు తెలిపిన ప్రకారం.. మియాపూర్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ ఎస్‌వీహెచ్ ప్లాజాలో కొంత కాలంగా ఉంటున్న ఓం రమేశ్ కృష్ణ(46)తమిళ సినీ దర్శకుడిగా పని చేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రమేశ్ కృష్ణ తిరిగి రాలేదు. భార్య సహా కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లభించలేదు. దీంతో దర్శకుడి భార్య శ్రీదేవి మియాపూర్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohd. Abdul Azeem Chand S/o Mohd. Zaheeruddin Chand, aged 33 years, Occ: Business R/o H.No.8-5-20/1, Teachers Colony, Mahabubnagar Applicant / Borrower నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: All that the part & parcel of residential House plot No.52, an extent of 400.44 Sq.yards, in Sy.No.215, situated within the limits of Pyalamaddi Hussainpur Village, Kodangal Mandal, Vikarabad Dist., Bounded by: East: 40 ft. Road, West: Plot No.261, 260, 259 and 258, North: Plot No.53, South: Plot No.51.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పానుగంటి మాధవి భర్త పానుగంటి మల్లేష్, వయస్సు: 36, వృత్తి గృహిణీ, ఇంటి నెం. 1-25, చుక్కపూర్, మండలం తలకొండపల్లి, జిల్లా మహబూబ్‌నగర్ అను వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టికొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావునా ఈ యొక్క ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోపు మా బ్రాంచి నందు సంప్రదిం చగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తి పై ఎలాంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.
ఆస్తి వివరాలు: సర్వేనెం 72, ప్లాటు నెంబరు 84, విస్తీర్ణం 80.00 చదరపు గజములు 135.51 చదరపు మీటర్లు.
హద్దులు : తూర్పు : ప్లాటు నెంబరు 99, పడమర : 30 ఫీట్ల రోడ్డు, ఉత్తరము: ప్లాటు నెంబరు 85, దక్షిణము: ప్లాటు నెంబరు 83.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి గడ్డం భాగ్యమ్మ భర్త జి. బుచ్చయ్య వయస్సు: 46, వృత్తి గృహిణీ ఇంటి నెం. 7-80, మంచన్ పహాడ్ గ్రామం, నందిగామ మండలం, జిల్లా రంగారెడ్డి అను వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావునా ఈ యొక్క ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోపు మా బ్రాంచి నందు సంప్రదిం చగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తి పై ఎలాంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.
ఆస్తి వివరాలు: రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం షాద్‌నగర్ మున్సిపాలిటీ చటన్‌పల్లి గ్రామ శివారులో సర్వేనెంబరుల 708/పిలో C.P. No. 7/2005లో లక్ష్మీ నర్సింహకాలనీలో ప్లాటు నెంబరు 24 వైశాల్యము 155.55 చదరపు గజములు సమానమగు 130.04 చదరపు మీటర్లు .
హద్దులు : తూర్పు : 22 వెడల్పు రోడ్డు , పడమర : సర్వే నెం. 708, ఉత్తరము: 20 వెడల్పు రోడ్డు దక్షిణము: ప్లాటు నెంబరు 23.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పసుపు లేటి అంజనేయులు తండ్రి పసుపులేటి రాములు వయస్సు: 40, వృత్తి: వ్యాపారము, R/o: C-2439, ఇంటి నెం.13-166/22 గురారం గుట్ట కాలని, ఆమన్‌గల్ గ్రామం, మండలం రంగారెడ్డి అను వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావునా ఈ యొక్క ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోపు మా బ్రాంచి నందు సంప్రదిం చగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.
ఆస్తి వివరాలు: ఆమన్‌గల్ పురపాలక సంఘం, రంగారెడ్డి జిల్లా ఇంటి నెం. 12-57 ,బ్లాక్‌నెం. 12, 110 గజములు, 247 మీటర్లు.
హద్దులు :
తూర్పు: 20 ఫీట్లరోడ్డు, పడమర: జి. కమలమ్మ వారి ఇల్లు, ఉత్తరము: ఇంటి నెం. 12-57 ఉత్తరం పార్ట్, దక్షిణము: యం.డి జలల్ వారి ఇల్లు.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి బోగా గీత భర్త రాజమల్లేష్, వయస్సు: 42, వృత్తి గృహిణీ ఇంటి నెం. 13-12A ఇంద్రగాంధీ కాలనీ, కుత్బుల్లాపూర్,జిల్లా రంగారెడ్డి అను వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావునా ఈ యొక్క ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోపు మా బ్రాంచి నందు సంప్రదిం చగలరు.లేనిచో ఈ యొక్క ఆస్తి పై ఎలాంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.
ఆస్తి వివరాలు: మహబూబ్‌నగర్ రిజిస్ట్రరు వారి పాలక ఫరూఖ్‌నగర్ మండలం షాద్‌నగర్ పురపాలక సంఘం ఫరూఖ్‌నగర్ గ్రామ శివారులో సర్వేనెం.208 మరియు 209లో ప్లాటు నెం. 04 (154.51) చదరపు గజములు మరియు 05 (154.28చదరపు గజములు) పూర్తి వైశాల్యము 308.79 చదరపు గజములు 258.17 చదరపు మీటరుల గలది. హద్దులు : తూర్పు : ప్లాటు నెం.5 , పడమర : ప్లాటు నెం.3 ఉత్తరము: 12 ఫీట్ల రోడ్డు దక్షిణము: ఇతరుల భూమి.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189